క్లుప్తంగా

బాషాకు జానపద కళాసేవ పురస్కారం



పురస్కారం అందుకుంటున్న బాషా

పాల్వంచ: పాల్వంచకి చెందిన కళాకారుడు షేక్ బాషా జానపద కళాసేవ పురస్కారం అందుకున్నారు. బుధవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో సారిపల్లి కొండలరావు ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ మాజీ సలహాదారుడు కేవీ రమణాచారి, సారిపల్లి కొండలరావు, చైర్మన్ గద్దర్ వెన్నెలమ్మ, సంగీత నాటక అకాడమీ చైర్మన్ అలేఖ్య, జానపద సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వంగా శ్రీనివాస్ గౌడ్, సుంచు లింగయ్య, కార్యదర్శి పమ్మి రవి చేతుల మీదుగా బాషా పురస్కారం అందుకున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయండి..



కార్మికులతో మాట్లాడుతున్న జనక్ ప్రసాద్

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల సాధనకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. బుధవారం కొత్తగూడెంలోని సింగరేణి మెయిన్ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులతో ఆయన చర్చించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ.. సంస్థలో కొన్నేళ్ళుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను గత ప్రభుత్వం పర్మనెంట్ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేక పోయిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంతో చర్చించి కనీస వేతనాలు అమలు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రసిడెంట్ త్యాగరాజన్, కార్పొరేట్ ఉపాధ్యక్షుడు పీతాంబరం, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, సెంట్రల్ సీనియర్ నాయకులు ధర్మపురి, వికాస్ కుమార్‌యాదవ్, అశోక్ పాల్గొన్నారు.

రెండు నాల్కల ధోరణి తగదు

కొత్తగూడెంఅర్బన్: అదానీ వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైఖరి హాస్యాస్పదంగా ఉందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర్రా కామేష్ విమర్శించారు. బుధవారం కొత్తగూడెంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల చలో రాజ్ భవన్ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి అదానీ వ్యవహారంలో అమెరికాలో నమోదైన కేసు విషయంలో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసి, నిన్న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో అదానీ కంపెనీతో చేసుకున్న ఒప్పందాలు రద్దు చేసుకోవడం కుదరదు అనడం రేవంత్‌రెడ్డి రెండు నాల్కల ధోరణికి నిదర్శనమన్నారు. దేశంలో మోదీ ప్రధాని అయ్యాక ప్రైవేట్ వ్యక్తుల పెట్టుబడులు పెరిగాయని వీటిపై విస్తృతంగా చర్చ జరగాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఢిల్లీలో రాహుల్‌గాంధీ అదానీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అదానీకి కాంట్రాక్టులు ఇవ్వడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. గంధం మల్లికార్జునరావు, మాలోత్ వీరునాయక్, పీక మల్లికార్జున్, నాగుల రవికుమార్, గుడివాడ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

గొత్తికోయలకు రగ్గుల పంపిణీ



గిరిజనులకు రగ్గులు అందజేస్తున్న దృశ్యం

కొత్తగూడెంరూరల్: హైదరాబాద్‌కు చెందిన సంభవ ఫౌండేషన్ (సద్గుగురునాథ్) ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండలంలోని గొత్తికోయ గిరిజనులకు బుధవారం సామాజిక సేవకులు గుగులోతు రూప్లానాయక్ వంద మందికి రగ్గులు పంపిణీ చేశారు. జలీల్‌పాషా, రాంబాబు, రమేష్, బాహుసింగ్ తదితరులు పాల్గొన్నారు.
జూలూరుపాడు: స్థానిక ఎస్సీ హాస్టల్ సమీపంలో నివాసం ఉంటున్న గొత్తికోయలు (ఆదివాసీ గిరిజనులు)కు జేపీఆర్ ఫౌండేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఇడుపుల రాజు, హెడ్‌కానిస్టేబుల్ మల్లయ్య పాల్గొన్నారు.

యేసు జననం.. లోక పావనం

ఘనంగా క్రిస్మస్ వేడుకలు ★ క్రైస్తవ మందిరాల్లో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత ★ శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, నాయకులు



కొత్తగూడెంఅర్బన్: సీఎస్ఐ చర్చిలో పాల్గొన్న భక్తులు

లోకరక్షకుడు యేసుక్రీస్తు పుట్టినరోజును బుధవారం క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. చర్చిలలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తు జన్మదిన నేపథ్యం, రోగులు, పేదల పట్ల ఆయన చేసిన త్యాగం, క్రీస్తు చూపిన మార్గాలైన నీతి, నిజాయితీ, అహింస, పరోపకారం వంటి అంశాలపై పాస్టర్లు బోధించారు. క్షమాగుణం, శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవన గమనం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. దాతృత్వం, త్యాగం, తన జీవితం ద్వారా మానవాళికి సందేశం అన్నారు. యేసుక్రీస్తు లోకాన్ని రక్షించడానికి జన్మించాడని గుర్తు చేశారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి భక్తులకు పంపిణీ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



ఇల్లెందు: చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, సతీమణి లక్ష్మి, చైర్మన్ దీవీ తదితరులు



కొత్తగూడెంఅర్బన్: పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న సీఐ శివప్రసాద్



సింగరేణి(కొత్తగూడెం): మినిస్ట్రీ బన్ను ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



కొత్తగూడెంఅర్బన్: గాజులరాజం బస్తీలోని చర్చిలో



పాల్వంచరూరల్: చర్చిలో కేక్ కట్ చేస్తున్న కొత్వాల శ్రీనివాసరావు



కొత్తగూడెంఅర్బన్: సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్



ఇల్లెందురూరల్: మామిడిగూడెం చర్చిలో...



కొత్తగూడెంఅర్బన్: సీఎస్ఐ చర్చిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





జూలూరుపాడు: భేతాళపాడులో..., హోలీఫెయిత్ మినిస్ట్రీస్‌లో కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు



కొత్తగూడెంఅర్బన్: ఏ పవర్‌హౌస్ బస్తీ చర్చిలో ప్రార్థన చేస్తున్న మహిళలు



టేకులపల్లి: సులానగర్ ఆర్‌సీఎం చర్చిలో..



ఇల్లెందు: సీఈఆర్ క్లబ్ ఎదుట చర్చిలో ప్రత్యేక ప్రార్థనలో క్రైస్తవులు



రుద్రంపూర్ చర్చిలో..



జూలూరుపాడు: వెంగన్నపాలెంలో స్వీట్లు తినిపిస్తున్న పాస్టర్ సుభాకర్



ఇల్లెందు: సీహెచ్‌పీలో కేక్ కట్ చేస్తున్న క్రిస్టఫర్



జూలూరుపాడు అంబేడ్కర్ కాలనీలో..



ఇల్లెందు: ఇల్లెందులపాడు చర్చిలో కానుకలు పంపిణీ చేస్తున్న దృశ్యం



ఇల్లెందురూరల్: ప్రార్థన చేస్తున్న భక్తులు



జూలూరుపాడు: సామూహిక ప్రార్థనలు



సుజాతనగర్‌లో చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రిస్టియన్లు

విలీన సభ పోస్టర్ల ఆవిష్కరణ

ఇల్లెందురూరల్: మండలంలోని పలు గ్రామాలలో న్యూడెమోక్రసీ విలీన సభ పోస్టర్లను ఆ పార్టీ నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భగా నాయకులు మాట్లాడుతూ.. 2013లో వివిధ కారణాలతో విడిపోయిన న్యూడెమోక్రసీ పార్టీలు తిరిగి ఈనెల 28న విలీనం అవుతున్నాయని చెప్పారు. దేశంలో మతోన్మాదం, బీజేపీ ప్రభుత్వ ఫాసిస్టు విధానంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. మతం పేరుతో మట్టి మనుషుల మధ్య వైషమ్యాలను రెచ్చగొడుతూ పాలన సాగిస్తోందని విమర్శించారు. కవులు, కళాకారులు, రచయితలను నక్సలైట్లంటూ అక్రమ కేసులు బనాయించి చిత్రహింసలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి పరిస్థితిలో విప్లవ పార్టీలు ఏకమై ప్రజలందిరినీ సమీకృతం చేయాలని కోరారు. ఇందులో భాగంగానే న్యూడెమోక్రసీ రెండు పార్టీలు విలీన నిర్ణయం తీసుకున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా 28న హైదరాబాద్‌లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మూడు మాలు, జోగ కృష్ణ, దేవా, పాపయ్య, నర్సయ్య, జీవన్, కృష్ణ, రాంచంద్రు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: సీపీఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) పార్టీల విలీన సభ ఈనెల 28న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు పార్టీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఇఫ్టూ రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్యా హర్యా పిలుపునిచ్చారు. ఈ మేరకు టేకులపల్లి మండల కేంద్రంలోని కాచనపల్లి అమరవీరుల స్థూపం వద్ద సభ వాల్ పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నోముల భానుచందర్, గుగులోత్ రామచందర్, బానోతు వెంకట్రాం, ధరావత్ వెంకన్న, బోడ మంచా, భూక్యా నర్సింగ్, భూక్యా కిర్యా, బిచ్చ పాల్గొన్నారు.
పాల్వంచ: హైదరాబాద్‌లో జరగనున్న విప్లవకారుల విలీన సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక నటరాజ్ సెంటర్ వద్ద విలీన సభ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో మంకెన వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మల్లేష్, కృష్ణ, రాజేష్, నరసింహారావు, భాస్కర్, వెంకన్న, మహేష్, సతీష్ పాల్గొన్నారు.





టేకులపల్లిలో వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు, పాల్వంచలో...

నేడు ఆర్‌ఎస్ఎస్ ర్యాలీ

ఇల్లెందు: ఆర్ఎస్ఎస్ శతాబ్ది ర్యాలీని విజయవంతం చేయాలని ఆర్ఎస్ఎస్ పట్టణ అధ్యక్షుడు బి.రాజేశ్వరరావు కోరారు. బుధవారం ఇల్లెందులోని ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం స్థానిక తహసీల్ వద్ద గణేష్ గుడి నుంచి రాందేవ్ బాబా సమావేశ మందిరం వరకు ర్యాలీ ఉంటుందని తెలిపారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు, విద్యావేత్తలు, వ్యాపారవేత్తలు ఈ ర్యాలీలో పాల్గొనాలని కోరారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



పూజలు చేస్తున్న స్థానికులు

టేకులపల్లి: పెగళ్లపాడులో కొలువుదీరిన శ్రీఅంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కోరం సురేందర్, కోరం ఉమ, బానోతు సరోజినీ, లక్కినేని శ్యాంబాబు, ఈది గణేష్, రెడ్యానాయక్, పాశాలు, తులసీరాం, బోస్, లక్కినేని మురళీ, హనుమంతు, భద్రు, వెంకట్, సురేందర్, రమేష్, గోవర్దన్, రాజు, బన్సి లాల్, కోటి, విజయ్, సాయి, లవకుమార్ పాల్గొన్నారు.

రేపటి నుంచి దర్గా ఉర్సు వేడుకలు

టేకులపల్లి: బేతంపూడిలోని దర్గా ఉర్సు వేడుకలు కులమతాలకు అతీతంగా ఈనెల నుంచి ప్రారంభం కానున్నాయని బుధవారం దర్గా కమిటీ అధ్యక్షుడు షేక్ షఫీ, కార్యదర్శి షేక్ జానీ తెలిపారు. ఈ మేరకు ఉర్సు వేడుకలలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా భక్తులు తరలివచ్చి మూడు రోజులు ఇక్కడే బస చేస్తుంటారని చెప్పారు. ఈనెల 27న రాత్రి 8 గంటలకు కొత్తగూడెంలోని సూపర్ బజార్‌కు చెందిన సి.మాలిక్ నివాసం నుంచి పవిత్రమైన గంధాన్ని ఊరేగింపుగా తీసుకొస్తారని, ఈ గంధాన్ని దర్గాలో సమర్పించడంతో ఉర్సు ప్రారంభం అవుతుందని తెలిపారు. వేడుకల్లో అన్నదానం తరువాత హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కళాకారుడు సయిద్ ఖాన్ ఆర్షి చేత ఖవ్వాలి కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.



బేతంపూడి దర్గా

వాజ్‌పేయి జీవితం స్ఫూర్తిదాయకం

భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని బీజేపీ నాయకులు అన్నారు. వాజ్‌పేయి శత జయంతి సంధర్భంగా బుధవారం ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ.. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు మార్గనిర్దేశం చేసిన మహానాయకుడు అని ఆయన సేవలను కొనియాడారు. వాజ్‌పేయి ఆశయాలకు అనుగుణంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పని చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు రక్తదానం చేశారు. – సాక్షి నెట్‌వర్క్



చుంచుపల్లి: రక్తదానం చేస్తున్న యువకులు



జూలూరుపాడులో నివాళులర్పిస్తున్న నాయకులు